# అసలైన విప్లవవాది... సిసలైన సిద్ధాంతకర్త

# గాంధీజీ



డా. నాగసూరి వేణుగోపాల్

# Asalina Viplavavadi... Sisalina Sidhantha Karta GANDHIJI

*(A True Revolutionary and a Radical Thinker GANDHIJI)*

By

Dr. Nagasuri Venugopal
9440732392
venunagasuri@gmail.com

© Author

1st edition : *Telangana Gandhi Smaraka Nidhi,* January 2020, 500 copies
2nd edition : *Gandhi Global Family, Hyd.,* July 2020, 5000 copies
3rd edition : *Gandhi Bhavan, Kakinada,* April 2021, 1000 copies

Price : Rs. 150/-

Published by & for copies

Gandhi Bhavan
Venkataratnam Nagar
Beside Municipal Corporation
**KAKINADA - 533 001** A.P.
Phone : 9441011668

Copies can also be had at :
G. Malyadri, Vijnana Prachuranalu
162, Vijayalakshmi Nagar, Nellore-524 004. A.P.
Mobile : 9440503061

Navodaya Book House, Opp. Metro pillar 14,
Kachiguda Crossroads, HYDERABAD-500 027.
Phone : 040-24652387

e-edition available at : Kinige

Cover page design : artistrameshch@gmail.com

Printed at :
Sri Sarada Printers, Hyderabad.

# విషయసూచిక


| | | | |
|---|---|---|---|
| i. | గాంధీ – ఎ రీలుక్... జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి | | *ix* |
| ii. | గాంధీజీ ఆశయాలతో మమేకం అవుతూ... వై.ఎస్.వి.ఎస్.మూర్తి | | *xii* |
| iii. | వివేకవంతమైన దారి ... డా. నాగసూరి వేణుగోపాల్ | | *xvi* |
| 1. | అసలైన విప్లవవాది... సిసలైన సిద్ధాంతకర్త | ... | 19 |
| 2. | మానవ చరిత్ర పటలానికే ధ్రువతార | ... | 24 |
| 3. | గాంధీజీ సార్వత్రికత ఏమిటి? | ... | 28 |
| 4. | వివేకం గల విజ్ఞాని | ... | 33 |
| 5. | సేవ అంటే ఇప్పటి సర్వీస్ కాదు | ... | 37 |
| 6. | శత్రువును సైతం సంస్కరించే సత్యాగ్రహం | ... | 39 |
| 7. | హింస... అహింస | ... | 42 |
| 8. | అంతరంగం నుంచి అంతర్జాతీయం దాకా... | ... | 45 |
| 9. | శ్రమజీవిగా బహురూపి | ... | 48 |
| 10. | కరోనా టైంలో గాంధీజీ ఉండి ఉంటే... | ... | 51 |
| 11. | గాంధీజీని అనుసరించిన మహనీయులు | ... | 55 |
| 12 | గాంధీజీ మహిళాసేనాని కస్తూర్బా | ... | 59 |
| 13. | అపురూపం... వారిద్దరి సాంగత్యం | ... | 68 |
| 14. | గ్రామాల సుస్థిర అభివృద్ధికి గాంధీజీ సాంఘిక, ఆర్థిక విధానాలు | | 71 |
| 15. | రైతు పక్షపాతి, పర్యావరణవాది జె.సి. కుమారప్ప | ... | 80 |
| 16. | వలస కార్మికులతో మారిన గ్రామీణ భారతం<br>అబ్దుల్ కలాం పుర పరిష్కారం | ... | 87 |
| 17. | అపర గాంధేయవాది పొట్టి శ్రీరాములు | ... | 90 |
| 18. | విలక్షణమైన లోహియా మైత్రి | ... | 95 |

| | | | |
|---|---|---|---|
| 19. | సైన్స్ ఆఫ్ బ్రహ్మచర్య | … | 99 |
| 20. | శ్రేయస్సు మరువని సైన్స్‌దృష్టి | … | 104 |
| 21. | గాంధియన్ ఇంజనీరింగ్ | … | 109 |
| 22. | గాంధీజీ దృష్టిలో టెక్నాలజి | … | 113 |
| 23. | భావవ్యక్తీకరణ... పత్రికల నిర్వహణ | … | 126 |
| 24. | *గాంధీ* సినిమా అజ్ఞాత తపస్వి మోతీలాల్ కొఠారి | … | 131 |
| 25. | ప్రపంచవ్యాప్తంగా ఆకర్షిస్తున్న గాంధీజీ స్వీయచరిత్ర | … | 135 |
| 26. | గాంధీజీ అవసరం నేడు ఎక్కడెక్కడ? | … | 138 |
| | **అనుబంధం** | | |
| | గాంధీజీ జీవనగమనం | … | 143 |
| | నాగసూరి వివరాలు | … | 154 |

# గాంధీజీ ఆశయాలతో మమేకం అవుతూ...

**– వై.ఎస్.వి.ఎస్.మూర్తి**
సెక్రటరీ, **గాంధీ భవన్,** కాకినాడ

మహాత్మాగాంధీ ఏప్రిల్ 1921, మూడవ తేదీన ఆంధ్రప్రాంత పర్యటనలో భాగంగా కాకినాడ పట్టణానికి తొలిసారి వచ్చారు. ఉదయం 10 గంటలకు రైల్వేస్టేషన్ నుంచి గుర్రపు బండి మీద కాంగ్రెస్ స్వచ్ఛంద సేవకుల ఏర్పాట్ల నడుమ అశేష జనం మధ్య, పెద్ద బజారు గుండా, జగన్నాయకపురంలోని శ్రీ పైడా వెంకట నారాయణ ఇల్లు చేరుకున్నారు. సర్వశ్రీ కొండ వెంకటప్పయ్య పంతులు, శ్రీ గంటి సుబ్బారాయుడు, బులుసు సాంబమూర్తి మొదలైన పెద్దలతో సమావేశమయ్యారు. అనేకమంది వచ్చి కలిసిన అనంతరం, సాయంత్రం 6.45 నిమిషాలకు ఎల్విన్ పేట పార్క్ స్థలంలో బహిరంగ సమావేశానికి, ఊరేగింపుగా గాంధీ దంపతులు, వారి నాలుగో కుమారుడు వచ్చారు. నాటి వడగాడ్పులు సైతం ఊరేగింపును ఆపలేదు. ఎక్కడ చూసినా పచ్చటి తోరణాలే. స్వదేశీ వస్త్రాలపై కాంగ్రెస్ నినాదాలు వ్రాయబడ్డాయి. అంతకు రెండు రోజుల క్రితం శ్రీ పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ పతాక మువ్వన్నెలను ఖద్దరు వస్త్రాలపై నేసి మొదటిసారి తోరణాలుగా కట్టారు.

మైదానమంతా 200 వాట్ల దీపాల వెలుగుతో పట్టపగలులా కనబడింది. సుమారు 40 వేల మంది జనం హాజరు కాగా, అందులో 500 మంది స్త్రీలున్నారు. అందరూ ఎంతో ప్రశాంతంగా ఉండడంతో, మైక్ లేకుండానే మహాత్ముని మాటలు 80 గజాల దూరం వరకు వినిపించాయి. మున్సిపల్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న శ్రీ యెల్లా జోస్యుల వెంకటేశ్వర్లు గాంధీజీకి స్వాగతపత్రం చదవగా, తెలుగు అనువాదం శ్రీ కాశీభట్ల శాస్త్రి చదివారు. ప్రతిస్పందనగా గాంధీజీ, “హిందూ మహమ్మదీయ సోదరులారా!” అని మొదలుపెట్టి “నేను బలహీనంగా ఉన్నందువల్ల నిలబడి మాట్లాడలేక పోవుచున్నాను. దీనికి మన్నించవలెను. భారత జాతికి ఆహారపానీయాలు

# అసలైన విప్లవవాది... సిసలైన సిద్ధాంత కర్త

**ఒ**క చెంపమీద కొడితే మరో చెంప చూపించాడు! బలహీనుడు కాక బలవంతుడా?

గోచిగుడ్డ, చేతికర్ర, కళ్ళజోడు, బోడిగుండు ఏముంది ఆకర్షణ?

రాట్నం వడకమంటాడు, ఖాదీ అంటాడు, గ్రామాలు వెళ్ళమంటాడు ... ఎలా?

సైన్స్ తెలీదు, ఆధునికుడు కాదు!

– ఇలాంటి మాటలు నలభై, యాభై ఏళ్ళుగా వినబడ్డాయి, కనబడ్డాయి, చర్చించబడ్డాయి, స్థిరపడ్డాయి! నిజానికి గాంధీ ఇంతేనా? మరేమీ కాదా?

"రండి! మగటిమి చూపండి! ఈ పూజారులను తన్ని తరమండి. చచ్చినా మారలేరు కనుక. వీరు ప్రగతి విరోధులు! వీరికి హృదయ వికాసం లేదు. శతాబ్దాల తరబడి పేరుకుపోయిన గుడ్డి నమ్మకాల నుంచి వీరు పుట్టుకు వచ్చారు! ప్రజాహింస నుంచి వీరు పుట్టుకు వచ్చారు. ముందుగా కూకటి వేళ్ళతో పెరికి పారవేయవలసింది వీరి పూజారితనాన్నే. రండి, మగటిమి చూపండి! మీ కలుగులలో నుంచి వెలికి రండి! ఒకసారి నలుదిక్కులకు చూడండి! దేశదేశాలు ఏ విధంగా పురోగమిస్తున్నవో గమనించండి ..."

ఈ మాటలు ఎవరివో ఒకసారి ఊహించగలమా? ప్రచండమైన ఉరుముల్లాంటి ఈ పలుకులను వివేకానంద అన్నారు. ఆశ్చర్యం కలుగదా? ఇందులో భావం ఎంత తీవ్రంగా ఉందో, భాష అంత పదునుగా ఉంది కనుకనే వళ్ళు జలదరిస్తుంది. అంతేకాదు ఈ తెలుగు సేత కూడా మనల్ని మురిపిస్తుంది. దానికి కారణం 1972లో సంపాదకీయం కోసం నార్ల వెంకటేశ్వరరావు చేసిన అనువాదం కనుక. గాంధీజీ వాదాన్ని, వాదనా విధానాన్ని గమనిస్తే అంతటి ఆశ్చర్యం కలుగుతుంది. గాంధీలో,

# గాంధీజీ సార్వత్రికత ఏమిటి?

**ఆ**యుధాలకన్నా అహింసతో పోరాటానికి అవకాశాలు దాదాపు 11 రెట్లు ఎక్కువ!

గత శతాబ్ది కాలంలో జరిగిన సాయుధ పోరాటాలలో 27 శాతం విజయం సాధించగా అహింసా మార్గంలో జరిగిన పోరాటాలు 51 శాతం విజయాన్ని సాధించాయి!

వివిధ దేశాలలో పలు విశ్వవిద్యాలయాలు చేసిన పరిశోధనలలో తేలిన విషయాలు ఇవి.

ఈ సంగతి మనం గమనించినా, గమనించకపోయినా – ప్రపంచవ్యాప్తంగా గాంధీజీ గౌరవం, విలువా పెరుగుతున్నాయి. ఆయన ఆలోచనలకు ఆదరణ, విశ్లేషణ విశేషంగా పెరుగుతున్నాయి. 2007 జూన్ 15న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ గాంధీ జయంతి అక్టోబరు 2వ తేదీని ప్రపంచ అహింసా దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించింది. ఎందుకు? గాంధీజీ చెప్పిన విషయాలు యాభై వేల పేజీలలో నిక్షిప్తమై ఉన్నాయి. వారు చెప్పిన విషయాలపై లక్షలాది పేజీలలో ఎంతోమంది చర్చించారు, తర్కించారు, విబేధించారు, విశ్లేషించారు, గాంధీమార్గంలోని గొప్పతనాన్ని తెలుసుకుని ఉద్బోధించారు.

*సత్యాగ్రహ ఉద్యమమైనా, బ్రహ్మచర్య పరీక్షలైనా గాంధీజీ చెప్పిందే చేశారు, చేసిందే చెప్పారు! మరో వంకర మార్గం ఆయన ఎరుగరు.* యుగాల తరబడి ఈ సమాజం, ఈ ప్రపంచ హింసా విధానాలలో మగ్గిపోయి, అలసిపోయిందని గుర్తించి ఖండించాడు, ప్రకటించాడు. ఇంతమాత్రం చేస్తే గాంధీజీ గొప్పతనం పూర్తి అయి ఉండేది కాదు. దానికి పరిష్కారం ఎక్కడో సముద్రాల ఆవల అన్వేషించలేదు. మనకు తెలిసిన విషయాల నుంచే శోధించి స్వీకరించాడు. సత్యం, అహింస భావనలు హిమాలయాలంత పాతవి అని గాంధీజీ పదేపదే చెప్పారు. హింసకు పాల్పడకుండా,

# సేవ అంటే ఇప్పటి సర్వీస్ కాదు

**కొ**న్ని దశాబ్దాల క్రితం మనందరికీ తరచు కనబడినది ఒకటి గుర్తుకు వచ్చింది. అది ఆకాశవాణి, దూరదర్శన్‌లలో గానీ, పత్రికలలోగానీ తరచూ వినబడేది కాదు, కనబడేది కాదు. కానీ పోస్టాఫీసులలో, బ్యాంకులలో బాగా కనబడేట్టు ప్రదర్శితమయ్యేది. అంతేకాదు కొన్ని దుకాణాలలో సైతం కనబడేది.

మన ఆవరణలో వినియోగదారుడు
మనకు చాలా ముఖ్యమైన అతిథి!
ఆ వ్యక్తి మనమీద ఆధారపడలేదు,
నిజానికి మనమే అతనిమీద ఆధారపడ్డాం!
అతని రాక మనకు ప్రతిబంధకం కాదు,
మన పనికి అసలు ప్రయోజనం అతనే!
అతనికి సేవలందించడం ద్వారా
మనం ఎటువంటి దయ చూడపడం లేదు!
నిజానికి ఆయనే మనమీద దయచూపుతున్నాడు
– మనకు అవకాశం ఇచ్చి!

ఇప్పుడు చాలామందికి గుర్తొచ్చి ఉంటుంది. ఎ కస్టమర్ ఈజ్... అనే ఇంగ్లీషు వాక్యాల సముదాయం, దాని చివర నుండే మహాత్మా గాంధీ పేరు! 1890లో దక్షిణాఫ్రికాలో ఒక ప్రసంగంలో ఈ వాక్యాలు ఆయన ప్రస్తావించారు. గాంధీ చెప్పని విషయంలేదు. అయితే కొన్ని వ్యాప్తిలోకి వచ్చాయి. మరికొన్ని మరుగున పడిపోయాయి. పర్యావరణం గురించి గాంధీ చెప్పిన విషయాలు అప్పటికన్నా, ఇప్పుడు ఎంతో ప్రయోజనకరమని పర్యావరణ శాస్త్రవేత్తలు పర్యావరణ ఉద్యమశీలులు ఎంతోకాలం క్రితమే స్పష్టంగా పేర్కొన్నారు. అలాగే గాంధీజీ అనగానే ఆధ్యాత్మికత, భక్తి, మతం అనే ధోరణిలో పడిపోయి సైన్స్ దృష్టి, ప్రయోగ ధోరణి వంటి వాటి

# అంతరంగం నుంచి అంతర్జాతీయం దాకా...

**ఆ**యన ఆకారం చూస్తే ఆద్యంతం ఆధ్యాత్మికవాది అనుకుంటాం. కానీ ఆయన ఆలోచనాశీలి, సిద్ధాంతకర్త!

మనిషి కేవలం మేధస్సుతోనే కాకుండా ప్రతి నిత్యం శారీరక కష్టం చేయాలని తన జీవితకాలంలో 27 రకాల పనులను (వృత్తులను) కడునైపుణ్యంతో సాధించిన ఆధునిక వాది ఆయన. కొత్త మతాన్ని ప్రతిపాదించలేదు కానీ భారతదేశంలో ప్రజలు పాటించే అన్ని మతాలనూ, విశ్వాసాలను గమనించి వాటిలోని మానవీయ విలువలను ప్రోదిచేసి అందించిన దార్శనికుడు ఆయన. తరతరాలుగా హింస, ప్రతిహింసతో మానవజాతి రోసిపోయిందని ఈ ప్రపంచానికి సత్యాగ్రహం అనే అత్యాధునిక పోరాట మార్గాన్ని సూచించినవాడాయన. *సత్యాగ్రహమంటే సత్యమూ, ఆగ్రహమూ కానేకాదు. సత్యాన్ని గ్రహించడమే సత్యాగ్రహము. దాన్ని పాటించిన వ్యక్తి సత్యాగ్రహి.* గాంధీజీ ప్రకారం సత్యంలో అహింస, శాంతి, దయ, ఆశ, ఓరిమి అంతర్భాగాలే. అవసరానికి మించి దేనిని ఖర్చు చేసినా అది హింసే అని ప్రతిపాదించిన సిద్ధాంతకర్త గాంధీజీ. అయితే దీనిని తను కొత్తగా ఆవిష్కరించినట్లు చెప్పుకోలేదు. ఏ విషయం చూసినా గాంధీ నిత్య నూతనంగా బహుళ ప్రయోజనకరంగా దర్శనమిస్తారు.

"నాకు దేశభక్తి అంటే మానవత్వమే. నేను దేశభక్తుణ్ణి, ఎందుకంటే నేను మనిషినీ, నాలో మానవత్వం ఉంది. నా జీవిత ప్రణాళికలో సామ్రాజ్యవాదానికి చోటే లేదు. వ్యక్తిగతమైన, బహిరంగమైన నియమాల మధ్య సంఘర్షణ ఉండదు" అని *యంగ్ ఇండియా* పత్రిక (1921 మార్చి 6వ తేదీ సంచికలో 81వ పుట)లో ప్రకటించారు. ఇంకా ఈ విషయానికి సంబంధించి అదే *యంగ్ ఇండియా* పత్రిక (1925 జూన్ 18 సంచికలో 211వ పుట)లో ఇలా వివరిస్తారు – *"...జాతీయవాది కాకుండా అంతర్జాతీయ వాది కావడం సాధ్యం కాదు. జాతీయవాదం వాస్తవమైతేనే*

# గాంధీజీని అనుసరించిన మహనీయులు

**ఆ** ముగ్గురు గాంధీజీకి హార్ట్, హ్యాండ్, హెడ్ అని ఒక అజ్ఞాత వ్యక్తి 1950ల్లో రాజాజీకి ఉత్తరం రాశారట. చారిత్రక కోణాల పరిశోధకులు రామచంద్ర గుహ తన పరిశోధనలో భాగంగా నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీలో కొన్ని సంవత్సరాల క్రితం దాన్ని చూశారు. గాంధీజీ హృదయానికీ, కార్యాచరణకు, ఆలోచనలకు ప్రతీకలుగా జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్, రాజగోపాలాచారి గార్లను ఆ ఉత్తరంలో పేర్కొన్నారు. 125 సంవత్సరాలు జీవించాలనే తలంపును గాంధీజీ వ్యక్తీకరించినా 80 సంవత్సరం నిండకుండానే 1948 జనవరి 30న తుపాకి గుండ్లకు నేలకొరిగారు. ఈ ఆకస్మిక పరిణామానికి, అప్పుడే స్వాతంత్ర్యం గడించిన దేశం ఎలా స్థిరపడుతుందోనని ఎంతోమంది ఆందోళన పడేవారు. అలాంటి ఆలోచనల నుంచి ఈ సూత్రీకరణ మొదలై ఉండవచ్చు. ఈ సమాచారంతో గాంధీజీ 150వ జయంతి సంవత్సరం ముగింపువేళ *హిందూస్థాన్ టైమ్స్‌*లో సిసలైన గాంధేయులుగా *– నెహ్రూ, పటేల్, రాజేంద్ర ప్రసాద్, అబుల్ కలాం అజాద్, జె.బి.కృపలాని, రాజాజీ, కమాలాదేవి ఛటోపాధ్యాయ, మృదులా సారాభాయి, జయప్రకాష్ నారాయణ్, జె.సి.కుమారప్ప, మీరాబెన్, సరిహద్దు గాంధీ గా పిలువబడే ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్* – ఈ పన్నెండుమందినీ రామచంద్ర గుహ ఒక వ్యాసంలో ప్రస్తావిస్తూ తమ జీవితాంతం గాంధీజీతో, గాంధీజీ ఆదర్శాలతో సాగిన వారని తెలియచేశారు.

నెహ్రూ, పటేల్ గార్లకు పడేది కాదనే రీతిలో ఇప్పుడు చర్చలు జరుగుతున్నాయి కానీ, వారి మధ్య సఖ్యత ఉంది కనుకనే తొలినాళ్ళలో మనదేశపు స్వాతంత్ర్యం సవ్యంగా సాగిందని గుహ అంటూ ఒక విషయం ప్రస్తావిస్తారు – వారిద్దరి మధ్య నడిచిన ఉత్తరాల గురించి పేర్కొంటూ! గాంధీజీ గతించగానే నెహ్రూ ఉత్తరంలో పటేల్‌తో అన్నదేమిటంటే – "బాపు కనుమరుగయ్యాక అంతా మారిపోయింది. ఇప్పుడు క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కోవాల్సి ఉంటుంది. పాత విబేధాలను పక్కన బెట్టి

# అపురూపం... వారిద్దరి సాంగత్యం

**గాం**ధీజీకి కస్తూర్బా మీద ప్రేమ కలిగినపుడు ఏం జరిగేదో తెలుసా? సరాసరి గాంధీనే చక్కటి కాఫీ కలిపి భార్యకు ఇచ్చేవారు. నిజానికి గాంధీజీకి కాఫీ, టీ అంటే ఇష్టం ఉండేది కాదు. కానీ కస్తూర్బాకు కాఫీ అంటే మక్కువ. భార్యాభర్తల మధ్య ఇలాంటి తేడాలు, సర్దుకోవడాలు మనకు తెలిసిందే! అయితే ఇద్దరు మహామహుల మధ్య జీవితం ఎలా సాగింది అని ఎంతోమందికి ఆసక్తి ఉంటుంది. తరచి చూస్తే వారి మధ్య అంతరాలే కాదు అనంతమైన ప్రేమ తొణికిసలాడేదని బోధపడుతుంది. గాంధీజీ భోజనానికి కూర్చొంటే తప్పనిసరిగా ఆయనకు ఎడమవైపున కస్తూర్బా కూర్చోవలసిందే! ఎంతటి అతిథి అయినా కుడివైపున, ఇంకా ఎక్కువమంది అతిథులు ఉంటే ఎదురుగా కూర్చోవలసిందే. అంతేకాదు చాలా సమావేశాలలో గాంధీజీ వెనుక మౌనంగా రాట్నం వడుకుతున్న కస్తూర్బా కనబడేది. ఎంతోమంది స్త్రీలకు ఇది స్ఫూర్తి, మార్గనిర్దేశనం.

గాంధీజీ దంపతుల సాన్నిధ్యంలో రెండు దశాబ్దాలు గడిపిన రామ్ నారాయణ్ చౌధురి 'బాపూ యాజ్ ఐ సా హిమ్' అనే పుస్తకంలో చాలా స్మృతులు నిక్షిప్తం చేశారు. ఆ పుస్తకంలో ఒక దృష్టాంతం ఇలా సాగుతుంది (అనువాదం: నార్ల వెంకటేశ్వరరావు). "బాపూజీ కోసం దాచిపెట్టిన నాలుగు పండ్లను ఆమె నాకిచ్చివేస్తున్నట్టు వినగానే, వాటిని తీసుకోవడానికి నేను సంకోచించాను. కాని కస్తూర్బా నేను పుచ్చుకుంటేనే తప్ప వీలులేదని పట్టుపట్టడమే కాక, నా యోగక్షేమాలను వివరంగా అడిగి తెలుసుకొనడం మొదలుపెట్టింది. ఆమె వాత్సల్యం నా మనస్సుకు ఎంతో శాంతి నిచ్చింది. నా తిరుగు రాకకోసం ఉత్సుకతతో ఉన్న బాపూజీ 'బ్రతికి బయట పడగలిగావా?' అని నవ్వుతూ అడిగారు. జరిగినదాన్ని నేను పూసగుచ్చినట్టు చెప్పగా విని... 'ఔను, అదే ఆమె స్వభావం. నాకోసం మిగిల్చిన దాన్ని మరెవరైనా

## వలస కార్మికులతో మారిన గ్రామీణ భారతం

# అబ్దుల్ కలాం పుర పరిష్కారం

1930 మార్చి 12 నుంచి ఏప్రిల్ 6 దాకా 24 రోజులపాటు 200 మైళ్ళు నడిచి దండి చేరడం దండి సత్యాగ్రహం. ఇది జరిగిన నాలుగున్నర సంవత్సరాలకు చైనాలో లాంగ్ మార్చ్ 1934 అక్టోబరు 16 నుండి 1935 అక్టోబరు 11 దాకా అంటే 370 రోజులలో 5,600 మైళ్ళు సాగింది. వీటిని ఈ శతాబ్ద కాలపు అద్భుతాలుగా చరిత్రలో చదువుకుంటాం. వీటి ప్రభావాల గురించి చర్చిస్తాం. ఈ రెండింటికి మించిన మహానడక 2020లో భారతదేశంలో సంభవించింది. దీనికి గాంధీ, మావో వంటి నాయకులు లేరు. ఎవరు ఎంత దూరం నడిచారని కూడా చెప్పేవారు లేరు. ఎందుకంటే ఇది ఆ రెండింటిలాగా ముందే నిర్ణయించుకున్నది కాదు. అలాగే ఈ రెండు యాత్రలలాగా ఒకే దిశలో కూడా సాగలేదు.

సుమారు రెండు కోట్లమంది వేలాది కిలోమీటర్లు కాదు గానీ, వందలాది కిలోమీటర్లు తిరువనంతపురం, మద్రాసు వైపు నుంచి అలహాబాదు దరిదాపుల దాకా, అహమ్మదాబాదు, బొంబాయి వైపు నుంచి ఉత్తరాది, ఈశాన్య రాష్ట్రాలవైపు ఉన్న చిన్నపాటి లగేజీతో ఊరిలోని కుటుంబాల కోసం అలాగే నడిచారు. ఆకలి, దప్పులు, శ్రమ, బడలిక, అనారోగ్యం, చావు వంటి వాటిని లెక్కచేయకుండా అలాగే మహానడకగా మారిపోయారు. వీరికి ఒక నాయకుడు లేడు. అభివృద్ధి అనే ఆశ తోడ్పడుతుందని కొంత ప్రణాళికతో వచ్చి నగరాలు చేరినవారు – ఆ నగరాల మీదా, నగరవాసులతో ముడిపడిన అహంకారం, అజీర్తి, అపరిశుభ్యం మీద నిరసనగా అసంతృప్తితో వెనుదిరిగారు. వీరి సేవలను ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రతి నగరవాసి వినియోగించుకున్నాడు. ఏ నాయకుడూ, ఏ అధికారీ వీరి సమస్యలను పూర్తిగా గమనించలేదు, పరిష్కరించలేదు. మౌనంగా, విషాదంగా మూటముల్లెతో సాగిన మనుషుల బారును చూసిన తర్వాత నగరాల మానవత్వం నాలిక్కరుచుకుంది. మన ప్రణాళికలు తల వంచుకున్నాయి. అంతే! ఏ రాజకీయపార్టీ వీరిని పట్టించుకోలేదు.

# విలక్షణమైన లోహియా మైత్రి

**పా**లిటిక్స్ *ఈజ్ ఎ షార్ట్ టర్మ్ రిలిజియన్ అండ్ రిలిజియన్ ఈజ్ ఎ లాంగ్ టర్మ్ పాలిటిక్స్* – వంటి విభిన్నమైన, అర్థవంతమైన దృక్కోణాలను ఒక్క రామమనోహర్ లోహియాలోనే చూడగలం. ఆధునిక భారతీయ సమాజాన్ని అవగతం చేసుకోవాలంటే తప్పక గాంధీ, అంబేద్కర్, ఎమ్.ఎన్.రాయ్ వంటి మహామహుల జీవిత అనుభవాలనూ వారు ప్రబోధించిన వాదాలనూ సూత్రీకరించిన విశ్లేషణలను తప్పక అధ్యయనం చెయ్యాలి. అటువంటి కోవలో తారసపడే మహామేధావి, కళాహృదయం గల రసపిపాసి, రాజకీయవేత్త, సిద్ధాంత కర్త, గొప్ప రచయిత డాక్టర్ రామమనోహర్ లోహియా (1910–1967). మీరు హర్షించవచ్చు, లేదా ఖండించవచ్చు – కానీ నిర్లక్ష్యం చేయడానికి వీలులేని విలక్షణమైన వ్యక్తి లోహియా. స్వతంత్రంగా ఆలోచించగల వారందరూ సాహసికంగా ఉండలేరు. ఈ రెండు అపురూప లక్షణాల మేలుకలయిక ఆ విలక్షణత. ఈ సమాజాన్ని ఈ దేశపు స్వాతంత్ర్యేచ్ఛను గొప్పగా ప్రభావితం చేసిన అపురూప వ్యక్తి గాంధీజీ. హేతుబద్ధంగా విబేధించి గాంధీజీ ఆలోచనలకు కొత్త అర్థాన్నీ, జన జీవాలను అందించిన దార్శనికుడు, తాత్వికుడు లోహియా!

గాంధీజీ లోహియా వ్యక్తిత్వాలనూ, ఆలోచనలనూ కలిపి పరిశీలించినపుడు చాలా తమాషాగా, మరింత ఆసక్తికరంగా ఉంటుంది. వ్యవహార శైలిలో ఇద్దరికీ కట్టెదురు. గాంధీ ఎంత మృదువో లోహియా అంత పెళుసు. ఇద్దరి మధ్య 41 సంవత్సరాల ఎడం ఉంది. బయటి నుంచి చూస్తే ఇరువురివీ పొంతన లేని మూర్తిమత్వాలు. కానీ అంతరంగాలను పరిశీలిస్తే – లోహియా మహాశయుడు గాంధీజీని గురువుగానే కాదు, 'మానస పిత'గా పరిగణించారు. గాంధీ అయితే కుమారుడి కన్నా ఎక్కువ ప్రేమగా లోహియాను చూసుకున్నారు. అందువల్లనే చాలాసార్లు లోహియా పరుషమైన, దురుసైన, పదునైన మాటలను గాంధీ చాలాసార్లు పడ్డారు. లోహియా అతిగా సేవించే కాఫీ, టీ, సిగరెట్లు తగ్గించడానికీ, మాన్పించడానికీ

# గాంధియన్ ఇంజనీరింగ్

**గాం**ధేయ సాంకేతిక విజ్ఞానం – ఇటువంటిది ఒకటి ఉందా? అని కూడా సందేహం రావచ్చు. ఇటీవల కాలంలో గాంధీని లోతుగా అధ్యయనం చేయడం పెరిగింది. ప్రఖ్యాత శాస్త్రజ్ఞులు ఆర్.ఏ.మషేల్కర్, సి.కె. ప్రహ్లాద్ గార్లు *గాంధీయన్ ఇంజనీరింగ్* అనే పద ప్రయోగాన్ని దశాబ్దం కిందట చేయడమే కాదు అదేమిటో, అది ఏ రకంగా విభిన్నమో, ప్రయోజనకరమో వివరించారు. 2010 ఏప్రిల్‌లో చేసిన *గాంధీయన్ ఇంజనీరింగ్ : మోర్ ఫ్రమ్ లెస్ ఫర్ మోర్* అనే ప్రసంగం – ప్రదర్శన చాలామందికి ఆశ్చర్యాన్నీ, ఆనందాన్నీ నింపింది. మషేల్కర్ ప్రఖ్యాత రసాయన శాస్త్రవేత్త, సిఎస్ఐఆర్ (CSIR) డైరెక్టర్ జనరల్‌గా పనిచేశారు. సి.కె. ప్రహ్లాద్ మేనేజ్‌మెంట్ విభాగపు నిపుణులు. వీరిద్దరు ఈ గాంధీయన్ ఇంజనీరింగ్ భావనను ప్రపంచవ్యాప్తం చేయాలని ప్రయత్నించారు. అయితే సి.కె.ప్రహ్లాద్ 2010 ఏప్రిల్‌లోపే గతించడం విషాదం. తక్కువ వనరులు వినియోగించుకుని పొందే ఫలితం ఎక్కువమందికి ఉపయోగపడాలి అనేదే ఈ సూత్రం. అత్యుత్తమమైన, అత్యున్నతమైన టెక్నాలజీ ద్వారా *ఉన్నత ప్రమాణాలతో, తక్కువ ఖర్చుతో ఎక్కువమందికి ప్రయోజనం చేకూర్చేదే ఈ 'గాంధీయన్ ఇంజనీరింగ్'*. ఇది సాధ్యమా అని ప్రశ్నించడమే కాదు. టెక్నాలజీ గురించి గాంధీ భావనలు ఏమిటి – అని ప్రశ్నలు రావచ్చు. ఈ విషయం ఈ శాస్త్రవేత్తల ద్వయానికి బాగా తెలుసు కనుకనే ఉదాహరణలతో వివరిస్తారు!

*సర్వైవల్ ఆఫ్ ది క్లైండెస్ట్* అని *మ్యూజిక్ ఆఫ్ ది స్పిన్నింగ్ వీల్* అనే పుస్తకంలో దీన్ని వివరిస్తారు సుధీంద్ర కులకర్ణి. పూర్తిగా విభిన్నంగా ఆలోచించడం గాంధీజీ శైలి. ఆపిల్ సంస్థను ప్రారంభించిన వారిలో ఒకరైన స్టీవ్ జాబ్స్ (Steve Jobs) కు గాంధీజీ అంటే వ్యక్తిగతమైన ఆరాధన ఉండేదనీ, విభిన్నంగా ఆలోచించే రీతికీ గాంధీస్ఫూర్తి అనీ, జాబ్స్ జీవిత చరిత్రలో వాల్టర్ ఐజాక్‌సన్ (Walter Isaacson) వివరిస్తారు. పరిశోధనలో, ప్రయోగాలు పేరిట జంతువులనూ, రకరకాల ప్రాణులను

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Asalaina+Viplavavadi+Sisalaina+Siddhanta+Karta+Gandhiji+Third+Edition**

* * *